


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
ఆదివారం 25 జనవరి 2026 8 పేజీలు



# ఫార్మా కంపెనీలు వద్దు...

## - నాటి బెల్లం తయారీకి ప్రభుత్వం అనుమతి ఇవ్వాలి

**సూర్య- బిక్కనూర్**

మండలంలో మనుషుల ప్రాణాలను హరించే ఫార్మా కంపెనీలకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని మండలంలోని 18 గ్రామ పంచాయతీల పాలకవర్గ సభ్యులు, ప్రజలు ఏకగ్రీవంగా కోరుతున్నారు. గతంలో అనకాపల్లి తర్వాత అత్యధికంగా బెల్లం తయారు చేసే మండలంగా పేరు పొందిన బిక్కనూరుకు పూర్వ వైభవం తీసుకురావాలంటే ఎక్సైజ్ శాఖ పాలసీని రద్దుచేసి రైతులు బెల్లం తయారు చేసుకునేందుకు వీలుగా అవకాశాలు కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు. బెల్లం తయారీ నిషేధించిన నుండి మండలంలో పెద్ద ఎత్తున రైతులు ఇతర ప్రాంతాలకు వలస పోయారని, భూములను పారిశ్రామికవేత్తలకు అమ్ముకోవడంతో పెద్ద ఎత్తున కెమికల్ ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేయడంతో మండల ప్రజలు





నిత్యం అనారోగ్య పాలు అవుతున్నారని, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బెల్లం వండుకునేందుకు ఎలాంటి ఆంక్షలు విధించకుండా బెల్లం తయారీ ని ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు రైతులకు ఇచ్చిన హామిని నెరవేర్చలేదని, ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని అమలు చేయాలని(మిగతా 2లో)

### ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు

# సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చాలి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పూర్తి స్థాయిలో లబ్ధి చేకూరేలా సంబంధిత శాఖల అధికారులు చొరవ చూపాలని జిల్లా జడ్జి జీ.వీ.ఎన్.భరతలక్ష్మి సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చొరవతో డీఆర్డీఏ, సెర్ప్, విద్యా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా జనరల్ ఆసుపత్రిలో శనివారం ప్రత్యేక అవసరాల బాలబాలికల కోసం సదరం శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి జిల్లా జడ్జి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ, దివ్యాంగులైన తమ పిల్లలకు సదరం సర్టిఫికెట్లు, ఆసరా పెన్షన్లను ఇప్పించాలని పలువురు తనను కలిసి కోరడం జరిగిందన్నారు. దీంతో సంబంధిత అధికారులను సంప్రదించి, జిల్లా కలెక్టర్ తోడ్పాటుతో ఈ ప్రత్యేక సదరం శిబిరాన్ని ఏర్పాటు చేయించామని తెలిపారు. దివ్యాంగులైన పిల్లలు వారికి ఏం కావాలి అన్నది అడగలేని పరిస్థితిలో ఉంటారని, వారి అవసరాలను సంబంధిత అధికారులే గుర్తించి సహకారం అందించాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన వారి కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా వారు పూర్తి స్థాయిలో లబ్ధి పొందేలా చొర చూపాల్సిన గురుతర బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. భవిత కేంద్రాలలో కనీస సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దివ్యాంగులకు ప్రతి వారం సదరం శిబిరం నిర్వహిస్తూ సర్టిఫికెట్లు జారీ చేస్తారని, (మిగతా 2లో)




# రిజిస్ట్రేషన్ చేసుకోని ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు

## - ఫైన్‌లు, పెనాల్టీలు విధిస్తూ నోటీసులు జారీ చేయాలని ఆదేశం

## - జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి, జిల్లా ప్రతినిధి**

జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆస్పత్రులు తప్పనిసరిగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగువాన్ అన్నారు. శనివారం కామారెడ్డి కలెక్టరేట్లో జిల్లా వైద్యాధి కారులు, ప్రైవేట్ ఆస్పత్రుల యజమానులతో సమావేశం నిర్వహించారు. యాక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకొని ఆస్పత్రు లను గుర్తించి జరిమానాలు, పెనాల్టీలు, విధించాలని నోటీసులు జారీ చేయాలని జిల్లా వైద్యాధికారి దివ్యను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ చేసుకుని ఆసుపత్రుల నివేదికలను డిఆర కమిటీ సమర్పించాల న్నారు. జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ ఆమోదం మేరకు చట్ట (మిగతా 2లో)



# కామారెడ్డిలో ట్రిబుల్ ఇంజన్ సర్కారు రావాలి

## - జిల్లాలో నాలుగు మున్సిపాలిటీల్లో బీజేపీ గట్టి పోటీ ఇస్తుంది

## - కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రాబోయే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డిలో ట్రిబుల్ ఇంజన్ సర్కారు రావాలనీ అన్నారు. ప్రతి వార్డులో బీజేపీ కౌన్సిలర్ లను గెలిపించి బీజేపీ అభ్యర్థిని చైర్మెన్ చేస్తే ఎమ్మెల్యేతో కలిపి ట్రిబుల్ ఇంజన్ సర్కారు వస్తుందనీ అప్పుడు ఏ ఆటంకం(మిగతా 2లో)





# రైతును రాజు చేసిందే కాంగ్రెస్ ప్రభుత్వం

## - నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి

## - వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతును రాజును చేసిందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర్ బైపాస్‌లో గల రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యవసాయ యాంత్రికరణ పనిముట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామా బాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి (మిగతా 2లో)

# ఫార్మా కంపెనీలు వద్దు...

*(మొదటి పేజీ తరువాయి)*

రైతులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో మండలం నుండి పెద్ద ఎత్తున బెల్లం తయారు చేసి విదేశాలకు ఎగుమతి అయ్యేదని గుర్తు చేస్తున్నారు. స్వచ్ఛమైన బెల్లాన్ని తయారు చేసే విధంగా ప్రభుత్వం రైతులను ప్రోత్సహించి ప్రోత్సాహకాలు అందజేయాలని మళ్లీ వ్యవసాయ



పొలాలలో బెల్లం గుమగుమలను ప్రోత్సహిస్తే మండల పేరు జాతీయస్థాయిలో నిలిచిపోతుందని, గల్ఫ్ బాట పట్టిన రైతులు సొంత మండలంలో వ్యవసాయం చేసుకుంటారని విద్యావంతులు చెబుతున్నారు. అలాగే మండల పరిధిలో పెద్ద ఎత్తున కూరగాయ పంటలు పండిస్తారని, కూరగాయ పంటలు పండించే రైతులకు ఫార్మా కంపెనీలకు ఇచ్చే ప్రోత్సాహకాలు రైతులకు ఇచ్చి ఫుడ్ మరియు అగ్రికల్చర్ జోన్ గా తీర్చిదిద్దితే పచ్చని పంటలతో గాలి నీరు కలుషితం కాకుండా ఉంటుందని, ఈ విషయంలో అన్ని పార్టీల నాయకులు మండల రైతులకు అండగా నిలబడాలని రైతులు కోరుతున్నారు.

### నాబార్డ్ నిధులు రైతులకు అందించాలి

**- ఎన్ఆర్ఐ శ్రీధర్ రెడ్డి**

మండలంలో ఫార్మా పరిశ్రమలను పూర్తిగా బ్యాన్ చేయాలని మండల కేంద్రానికి చెందిన ఎన్నారై పెద్దబచ్చగారి శ్రీధర్ రెడ్డి ప్రభుత్వాలను కోరారు. ఒకప్పుడు పచ్చని పొలాలతో, కూరగాయల పంటలతో మండలం ఎంతో అభివృద్ధి చెందిందని, ఫార్మా కంపెనీలు వచ్చిన తర్వాత రైతులు తీవ్రంగా నష్టపోయారని, మండల ప్రజలు వందలాదిమంది మృత్యువాత పడ్డారని, దీనిని ఇప్పటికైనా అరికట్టేందుకు



ప్రభుత్వాలు నాబార్డ్ ద్వారా రుణాలు అందజేసి వ్యవసాయాధారిత పరిశ్రమలు ఏర్పాటుకు అవకాశం కల్పించాలని, బెల్లం తయారీకి అనుమతులు ఇవ్వాలని, మండలాన్ని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌గా మార్చాలని, మండలం నుండి పెద్ద ఎత్తున కూరగాయలు పండించి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసే వనరులు ఉన్నాయని, ప్రభుత్వం రైతులకు కుటీర పరిశ్రమ లాగా వ్యవసాయానికి రాయితీలు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రిజిస్ట్రేషన్ చేసుకోని ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు

*(మొదటి పేజీ తరువాయి)*

ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. డాక్టర్లు పారామెడికల్ సిబ్బంది ఆస్పత్రికి వచ్చిన రోగుల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని అన్నారు. రోగులకు సరైన చికిత్స అందించాలని సూచించారు. రోగులనుంచి వసూలు చేసే ఫీజులు రిజిస్ట్రేషన్ సమయంలో డిఆర్ఏ కమిటీ సమర్పించిన ప్రైస్ లిస్ట్ ప్రోసీజర్ల ప్రకారమే వసూలు చేయాలని ఆదేశించారు. అనుమతి పొందిన ఆసుపత్రిలో డాక్టర్లు, ఇబ్బంది మార్పులు జరిగితే వాటిని తప్పనిసరిగా జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీకి తెలపాలన్నారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ సమాజంలో డాక్టర్లకున్న గౌరవాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత ఉందన్నారు. మానవత దృక్పథంతో రోగులకు సేవలందించాలన్నారు. ఫీజుల విషయంలో స్పష్టత పాటించాలని సూచించారు. డాక్టర్లకి ఏవైనా సమస్యలు ఉంటే ఐఎంఏ అసోసియేషన్ ద్వారా జిల్లా కలెక్టర్కు ప్రతినిత్యం అందించవచ్చు అని తెలిపారు. జిల్లా వైద్యాధికారి విద్య మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం నిబంధనల్లో లభించిన ఆసుపత్రులపై 50 వేల నుండి 5 లక్షల వరకు జర మన వేయించడంతోపాటు అవసరమైతే అలాంటి ఆసుపత్రిలో సీజ్ చేయడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యాలయానికి స్కానింగ్ రిపోర్టులు సి సెక్షన్ రిపోర్ట్ అవసరమైన నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. కొన్ని ఆసుపత్రుల యజమాన్యాలు తామే రిపోర్టర్లు మని చెప్పుకొని పత్రికలు యూట్యూబ్ ఛానల్ పేరుతో అందరి ఇబ్బంది పెడుతున్నారు అని తెలిపారు. ఈ సమావేశంలో వైద్యాధికారులు శిరీష, డాక్టర్ వెంకటస్వామి, వేణుగోపాల్, చలపతి, ప్రైవేట్ ఆసుపత్రిలో యజమానులు వైద్యులు పాల్గొన్నారు.

## ప్రజల నాయకుడు జననాయక్ కర్పూరి ఠాకూర్ జయంతి వేడుకలు

**సూర్య రెంజల్**

సమాజంలోని అణగారిన, వెనకబడిన, బలహీన వర్గాల అభ్యున్నతే ఎల్లప్పుడూ కృషిచేసిన ప్రజానాయకుడు జన నాయక్ కర్పూరీ ఠాకూర్ అని నాయి బ్రాహ్మణ జిల్లా సంఘం అధ్యక్షులు వెలుమల నరసయ్య అన్నారు. శనివారం రెంజల్ మండలంలోని సాతాపూర్ గ్రామంలో నాయి బ్రాహ్మణ మండల శాఖ మరియు ఆధ్వర్యంలో ఠాకూర్ 102 వ జయంతి పురస్కరించుకొని, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండుసార్లు ఎన్నికయ్యారని,ఆయన చేసిన సేవలను గుర్తించి భారతరత్న అవార్డును అందించడం జరిగిందన్నారు. రాజకీయాల్లో జననాయక్ కర్పూరి ఠాకూర్ తన సాదాసీదా జీవనం, ప్రజా సేవకు ఆయన చూపిన అంకిత భావాల ద్వారా ఎల్లప్పుడూ గుర్తుండిపోతారని తెలిపారు. ఆయన అందరికీ ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ, డివిజన్ నాయకులు రమేష్, కారవ్ జాంగిర్, భూమయ్య, రెంజల్ మండల అధ్యక్షులు గంధం నారాయణ, బోర్గం, రెంజల్, కందకుర్తి, సాతాపూర్ గ్రామాల అధ్యక్షులు మధు, సాయికృష్ణ, సతీష్, శ్రీకాంత్, నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు కిషన్, సాయికుమార్, హనుమాన్లు, శ్రీరామ్, శివకుమార్, నవీన్, సాయిలు తదితరులు ఉన్నారు.



## ఆడపిల్లలకు జన్మనిచ్చిన కుటుంబాలకు బేబీ కిట్ల పంపిణీ

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**సూర్య కామారెడ్డి, జిల్లా ప్రతినిధి**

నేషనల్ గర్ల్ చైల్డ్ సందర్భంగా బేటీ జన్మోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ



ఆసుపత్రిలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆడపిల్లలకు జన్మనిచ్చిన కుటుం బాలకు ఇన్ఫాంట్ బేబీ కిట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు ఎంతో అదృష్ట వంతులని అభినందించారు. నేటి సమాజంలో ఆడపిల్లలు విద్య, క్రీడలు, ఉద్యోగ రంగాల్లో గొప్ప స్థాయిల్లో రాణిస్తున్నారని తెలిపారు. గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్‌లో భాగంగా డిజిటల్ ఎడ్యుకేషన్, కెరీర్ భద్రత అంశాలపై తల్లిదండ్రులు ప్రతి దశలో పిల్లలకు సహకారం అందించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రమీల మాట్లాడుతూ, మహిళా సాధికారత కేంద్రం ద్వారా జిల్లాలో నిర్వహిస్తున్న అవగాహన సదస్సులు, మహిళలకు అందిస్తున్న వివిధ ఉపాధి శిక్షణ కోర్సుల వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేందర్, ఆర్డీవో వీణ, హాస్పిటల్స్ సూపరింటెంట్ అరుణ్ భాస్కర్ రావు, మహిళా సాధికారత సిబ్బంది శారద, తులసి, సౌందర్య, అరుణ్ కుమార్ స్వామి, హాస్పిటల్స్ సూపరింటెంట్ వెంకటేశ్వర్లు, గైనకాలజీ విభాగం డాక్టర్ రేఖ, హెడ్ నర్స్ సోనియా ప్రసన్న, నర్సులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూర్చాలి

*(మొదటి పేజీ తరువాయి)*

అర్హులైన వారికి పెన్షన్ అందిస్తారని, ఈ విషయాన్ని తోటి వారికి తెలియజేయాలని దివ్యాంగుల తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ పథకాలు వర్తింపజేయకపోతే, సరైన విధంగా సేవలు అందించకపోతే జిల్లా అధికారులకు తెలుపాలని, సరైన స్పందన రాకపోతే జిల్లా న్యాయసేవా సంస్థను సంప్రదించవచ్చని సూచించారు.కలెక్టర్ ఇలా త్రిపాఠి మాటా డుతూ, ఈ శిబిరాలలో సదరం సర్టిఫికెట్లు ఇప్పించిన అనంతరం, అర్హులైన వారికి త్వరితగతిన ఆసరా పెన్షన్లు మంజూరయ్యేలా జిల్లా యంత్రాంగం తరపున చొరవ చూపుతామని అన్నారు. ఈ మేరకు అవసరమైన ధ్రువపత్రా లను సిద్ధంగా ఉంచుకోవాలని దివ్యాంగులైన పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ప్రభుత్వం తగిన సదుపాయాలతో ఏర్పాటు చేసిన భవిత కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కేంద్రాలలో సాధారణ పిల్లలతో ప్రత్యేక అవసరాలు కలిగిన బాలలు మమేకమై వైకల్యం బారి నుండి క్రమక్రమంగా కోలుకునేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. భవిత కేంద్రాలలో పిల్లలకు పూర్తి స్థాయిలో సదుపాయాలు అందుబాటులో ఉంచుతూ, వారికి అవసరమైన స్పీచ్ థెరపి, ఫిజియోథెరపి వంటివి అందించాలని రిసోర్స్ పర్సన్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, ప్రభుత్వ వైద్య కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జలగం తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం

*(మొదటి పేజీ తరువాయి)*

రాగానే రైతులకు రుణమాఫీ చేశామని, రైతు భరోసా, బోనస్, ఇచ్చామని అన్నారు. మన జిల్లాలో అత్యధికంగా వరి పంట పండించిందని, అత్యధికంగా రైతులకు బోనస్ నిజామాబాద్ జిల్లా రైతులకు వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సబ్సిడీ కింద వ్యవసాయ శాఖ రైతులకు 50 శాతం కు పనిముట్లను అందజేస్తుందని అన్నారు. ఈ పనిముట్లు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఏడు మండలాల కలిపి 96 మంది లబ్ధిదారులకు వ్యవసాయ శాఖ నుండి వివిధ రకాల పనిముట్లను శాతం సబ్సిడీ కింద ఇవ్వడం జరిగిందని అన్నారు. సబ్సిడీ కింద ఇచ్చిన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. వ్యవసాయమే దండగా అన్న గత ప్రభుత్వం, రైతులను పట్టించుకోవడానికి విమర్శించారు, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతును రాజు చేసిందని ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. అనంతరం లబ్ధిదారులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ ముప్ప గంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్, మాజీ ఐ సి డి ఎం ఎస్ చైర్మన్ సాయా రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ రామ్ చందర్ గౌడ్ , రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్ , వ్యవసాయ శాఖ అధికారి, రైతులు తదితరులు పాల్గొన్నారు

## కామారెడ్డిలో ట్రిబుల్ ఇంజన్ సర్కారు రావాలి

*(మొదటి పేజీ తరువాయి)*

లేకుండా అభివృద్ధి అవుతుందనీ అన్నారు. జిల్లాలో నాలుగు మున్సిపాలిటీల్లో బీజేపీ గట్టి పోటీ ఇస్తుందనీ ప్రతి వార్డులో బీజేపీ కార్యకర్త గెలుపు కోసం పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే తో పాటు జిల్లా బిజెపి అధ్యక్షులు నీలం చిన్న రాజులు, కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ కుంట లక్ష్మారెడ్డి, విపుల్ జైన్, నాయకులు ఆకుల భరత్ మోటూరి శ్రీకాంత్, చిన్నోళ్ల రజనీకాంత్ నరేందర్ రెడ్డి, కాసర్ల శ్రీను గోవర్ధన్ తేలు శీను, ప్రవీణ్ రాజు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం లేకుండా ప్రయాణం చేయాలి.

**- సీఐ తుల శ్రీధర్**

**సూర్య బాన్సువాడ రూరల్**



ప్రమాదం జరగకుండా ప్రయాణం చేయాలని సీఐ తుల శ్రీధర్ అన్నారు. శనివారం బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సాంస్కృతిక సారథి కళాకారుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అరైవ్, అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అతివేగం ప్రాణాపాయం అని హెచ్చరించారు. పెద్దలు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కళాకారులు పాటలు, డప్పు చప్పుల ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో కళాకారులు ఆకుల మహేందర్, రమేష్, రావు, నాగరాజు, లక్ష్మీనారాయణ, రాము, పోశెట్టి తిరుపతి, కాశీరాం నరేష్, సవిత, శిల్ప, దివ్య, లత పాల్గొన్నారు.

# బాలికల హక్కుల రక్షణ కల్పించడంలోజిల్లా న్యాయ సేవాధికార సంస్థ ముందుంటుంది

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, నాగరాణి**

**సూర్య కామారెడ్డి, జిల్లా ప్రతినిధి**

బాలికల హక్కుల రక్షణ కల్పించడంలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ముందుంటుందని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి నాగరాణి అన్నారు. శనివారం కామారెడ్డి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల భద్రతను హక్కులను నిరంతరం సమాజంలో అవగాహన చేసి న్యాయ సౌలభ్యాన్ని అందిస్తుందన్నారు. ప్రతి బాలికకు సమాన అవకాశాలు అందించడం ద్వారా సమాజంలో సమానత్వం మహిళా సాధికారతను నిజంగా సాధించగలమని అన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యం బాలికల సమగ్ర అభివృద్ధికి పునాదిగా ఉంటుందన్నారు. మంచి ఆరోగ్యం ఉన్నప్పుడే విద్యలో జీవితంలో విజయం సాధించగలరని అన్నారు. ప్రతి బాలికలో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే వారిలో ఆత్మవిశ్వాసం పెరిగి నాయ కత్వ గుణాలు వికసిస్తాయని అన్నారు. మహిళ సాధికారతకు నిజమైన మార్గమని తెలిపారు. పోక్సో చట్టం బాలికలను లైంగిక వేధింపులు దుర్వినియోగం హింస నుండి రక్షించడానికి రూపొందించ బడిన ముఖ్య చట్టమని అన్నారు. బాలికలపై జరిగే ఏ చిన్న వేధింపులు కూడా మౌనంగా భరించకూ డదని అలాంటి ఘటనలు జరుగుతే వెంటనే తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పోలీస్ హెల్ప్ లైన్ 15100, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు సమాచారం అందించాలని సూచి ంచారు. బాలికలు ఎలాంటి భయం లేకుండా తమ సమస్యలను తెలుపాలని కోరారు. చట్టంపై అవగాహన కలిగి ఉండటం వల్ల భద్రతకు అత్యంత కీలకమని అన్నారు. డి ఎల్ ఎస్ ఏ, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీస్, సిడబ్ల్యుసి, విద్యాశాఖ మధ్య సమన్వయంతో బాలల కుల పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. బాలికల భద్రత హక్కుల పరిరక్షణ మరింత బలప డుతుందని తెలిపారు. ప్రమాదంలో ఉన్న జిల్లాలను గుర్తించడం బాల్య వివా బాధిత పిల్లలను రక్షణ కల్పించడం కేసుల్లో బాధితులకు



చట్టపరమైన వైద్య మానసిక సాయం అందించడం పిల్లలను సురక్షిత వాతావరణంలో పునరావాసం చేయడం లో ఎంతో అంకితభావంతో పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి స్రవంతి, సి డబ్ల్యూ సి నెంబర్ స్వర్ణలత, మండల విద్యాశాఖ అధికారులు ఎల్లయ్య రమణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, డిఎలసిఎస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. , కామారెడ్డి ఆధ్వర్యంలో నేషనల్ గర్ల్ చైల్డ్ డే సందర్భంగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, కామారెడ్డి లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టి. నాగరాణి, డీఎలస సెక్రటరీ, కామారెడ్డి హాజరై చిన్నారుల హక్కులు, సమానత్వం, విద్య,మహిళల సాధికారతపై ప్రసంగించారు. ఈ సందర్భంగా టి. నాగరాణి మాట్లాడుతూ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ బాలికల హక్కుల రక్షణలో ఎల్లప్పుడూ ముందుంటుంది. బాలికల రక్షణ చట్టం, బాలికల విద్యా హక్కులు వంటి చట్టాల అమలు, ఫ్రీ లీగల్ సలహాలు మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా బాలికల భద్రతను, హక్కులను నిరంతరం సమాజంలో అవగాహనా చేసి న్యాయసౌలభ్యాన్ని అందిస్తోంది. ప్రతి బాలికకు సమాన అవకాశాలు అందించడం ద్వారా సమాజంలో సమానత్వం మరియు మహిళా సాధికారతను నిజంగా సాధించగలం" అని అన్నారు. అలాగే, శారీరక మరియు మానసిక ఆరోగ్యం బాలికల సమగ్ర అభివృద్ధికి పునాదిగా ఉంటుందని, మంచి ఆరోగ్యం ఉన్నప్పుడే విద్యలో, జీవితంలో విజయం సాధించగలరని పేర్కొన్నారు. ప్రతి బాలికలో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే, వారి లో ఆత్మవిశ్వాసం పెరిగి, నాయకత్వ గుణాలు వికసిస్తాయని, అదే మహిళా సాధికారతకు నిజమైన మార్గమని ఆమె తెలిపారు. ;ాజూూా చట్టం బాలికలను లైంగిక వేధింపులు, దుర్వినియోగం మరియు హింస నుంచి రక్షించడానికి రూపొందించబడిన ముఖ్యమైన చట్టమని తెలిపారు. బాలికలపై జరిగే ఏ చిన్న వేధింపును కూడా మౌనంగా భరించకూడదని, అలాంటి ఘటనలు జరిగితే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీస్ లేదా చీూూూా హెల్ప్ లైన్ 15100 లేదా చైల్డ్ హెల్ప్?లైన్ 1098 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. బాలికలు ఎలాంటి భయం లేకుండా తమ సమస్యలను తెలియజేయ గలగాలని, చట్టంపై అవగాహన కలిగి ఉండటం వారి భద్రతకు అత్యంత కీలకమని అన్నారు. DLSA, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీస్, జఔజ, విద్యా శాఖ మధ్య సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోందని బాలికల భద్రత, హక్కుల పరిరక్షణ మరింత బలపడు తోందని తెలిపారు. ప్రమాదంలో ఉన్న చిన్నా రులను గుర్తించడం, బాల్య వివాహ బాధిత పిల్లలను రక్షణ కల్పించడం,;ాజూూా కేసుల్లో బాధితులకు చట్టపరమైన, వైద్య, మానసిక సహాయం అందించడం, అలాగే పిల్లలను సురక్షిత వాతావరణంలో పునరావాసం చేయడంలో ఎంతో అంకితభావంతో పనిచేస్తోందని ఆమె ప్రశంసించా రు. కార్యక్రమంలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి స్రవంతి, స్వర్ణలత, మండల విద్యాశాఖ అధికారులు ఎల్లయ్య , రమణ రెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు, స్టాఫ్ , డీఎలస సిబ్బంది, ఇతరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**-సర్పంచ్ కూద సంగమేష్**



**సూర్య,లింగంపేట్**

విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని శనివారం బాణపూర్ గ్రామ సర్పంచ్ కూద సంగమేష్ ఉపాధ్యాయులకు సూచించారు. లింగంపేట్ మండలం బాణపూర్ పాఠశాలను అయన పంచాయతీ కార్యదర్శి,పాలకవర్గ సభ్యులతో కలసి సందర్శించారు.మధ్యాహ్నం భోజనాన్మి పరిశీలించి వంటగదిని పరిశుభ్రంగా ఉంచి విద్యార్థులకు శుభ్రమైన భోజన అందించాలని మధ్యాహ్నం భోజన నిర్వహకులకు తెలిపారు.వీరి వెంట పంచాయతీ కార్యదర్శి రాజగౌడ్,గ్రామ ఉపసర్పంచ్ డప్పు సంజయ్,వార్డ్ మెంబెర్లు గొల్ల పరమేష్,మంగళి సంజీవ్,ఎండి అమీన్,మహిళా సంఘం అధ్యక్షురాలు,స్కూల్ ఛైర్మెన్ వడ్ల వనజ,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,మధ్యాహ్న భోజన నిర్వహకులు, ఉన్నారు.

## పిఆర్ టీయుటీఎస్ ముప్కాల్ డైరీ ఆవిష్కరణ

**సూర్య బాల్కొండ / ముప్కాల్**




ముప్కాల్ మండల విద్యా వనరుల కేంద్రం లో మం డల విద్యాధికారి జక్కుల రవి కుమార్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మొగిలి గంగారాం చే మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్ కొండ్రు నవీన్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సామ ప్రసాద్ తాడూరి లక్ష్మన్ యస్ జి శ్రీనివాస్ మండల కార్యదర్శి జి రాజేష్, పిఆర్ టీయుటీఎస్ డైరీ ఆవిష్కరణ చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంఆర్ సీ సిబ్బంది రజిత రజిని శ్రీనివాస్ పాల్గొన్నారు

## వార్డులో త్రాగునీటి సమస్యను తీర్చిన సర్పంచ్, ఉప సర్పంచ్

**సూర్య రెంజల్**



ప్రజలకు త్రాగునీటి సమస్య లు రాకుండా ఉండేందుకై బోరు మోటర్లను మరమ్మ త్తులు చేయించి, దాహార్తిని తీర్చడం జరిగిందని సర్పంచ్ తిరుపతి లలిత హన్మశీడ్లు, ఉప సర్పంచ్ చీలం మానస రాకేష్ రెడ్డిలు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని 5వ వార్డులో త్రాగునీటి సమస్య ఉన్న బోరు మరమ్మత్తులు చేయించి, మోటర్ ను రిపేరు చేసి, బోరు బావిలో వేసి, కాలనీ ప్రజల దాహార్తిని తీర్చడం జరిగిందన్నారు. విద్యుత్ స్తంభాలకు వీధి దీపాల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.గ్రామంలోని ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు పద్మ, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## దేశం సురక్షితంగా ఉండాలంటే యువత దృఢంగా ఉండాలి

**-తెలంగాణ సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ సుధాకర్ గౌడ్**

**సూర్య కామారెడ్డి,జిల్లా ప్రతినిధి**




దేశం సురక్షితంగా ఉండాలంటే యువత దృఢంగా ఉండాలని తెలంగాణ సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ సుధాకర్ గౌడ్ అన్నారు. శనివారం తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలో యువజన వారోత్సవాల్లో భాగంగా ఎన?స?స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ దేశం సురక్షితంగా ఉండాలంటే యువత శారీరకంగా మానసికంగా ఆరోగ్యపరంగా దృఢంగా ఉండాలన్నారు. మన జీవితంలో వాకింగ్, యోగ భాగము కావాలన్నారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అంజయ్య మాట్లాడుతూ స్వదేశీ భావన అనేది మన జీవితంలో బాగా కావాలన్నారు. టూ కిరణ్ సమన్వయకర్త డాక్టర్ ఎస్ నారాయణ గుప్తా మాట్లాడుతూ మనం వాడే వస్తువులు వ్యాపారాలలో స్థానిక స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల స్వాలంబన దిశగా తీర్చిదిద్ద పడుతుందన్నారు. యువతకు నూతన ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు. ప్రతి ఇల్లు స్వదేశీ ప్రతి యువకుడు స్వదేశీ భావనలను కలిగి ఉండి విధి ఉత్పత్తుల బదులు స్వదేశం పతులను వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ డాక్టర్ జి సునీత, ప్రొఫెసర్ లు డాక్టర్ మోహన్ బాబు, డాక్టర్ సబిత, డాక్టర్ ప్రతిజ్ఞ, డాక్టర్ నాగరాజు, పిఆర? డాక్టర్ సరిత, డాక్టర్ రమాదేవి, నిరంజన్, శ్రీకాంత్ , డాక్టర్ పోతన్న, డాక్టర్ సునీల్, కనకయ్య, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2026ను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా రాజంపేట మండలంలోని పలు పాఠశాలల్లో రహదారి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహిం చారు. ఈ కార్యక్రమాలు జడ్పీహెచ?స్ బాలురు పాఠశాల మరియు కస్తూరిభ గాంధీ జూనియర్ కళాశాల్లో నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారి ఇర్షాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని తెలిపారు. పాదచారులుగా నడిచే సమయంలో, బస్సులు మరియు ఇతర వాహనాల్లో ప్రయాణించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు సరళమైన భాషలో వివరించారు.అలాగే ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనే బాధ్యతాయు తమైన అలవాటును విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి సహాయం చేసే గుడ్ సమారిటన్?లకు ప్రభుత్వం కల్పిస్తున్న చట్టపరమైన రక్షణలు, ప్రోత్సాహకాల గురించి మరో సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారి రఫీ విద్యార్థులకు వివరి ంచారు.అనంతరం విద్యార్థులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయిం చారు. ఈ కార్యక్రమాల్లో సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టం నిర్వీర్యానికి కేంద్రం కుట్ర

**సూర్య- బిక్కనూర్**



ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని,మహిళా కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మయూరి సింగ్ ఆరోపించారు. శనివారం బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్థానిక స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కేంద్రం వెంటనే ఉపాధి హామీ పథకాన్ని యధా విధంగా ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు,రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ లక్ష్మి,జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్,జిల్లా వైస్ ప్రెసిడెంట్ కవిత, స్థానిక సర్పంచ్ రేఖ సుదర్శన్ మహిళా నాయకులు, మహిళా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకోండి

**సూర్య బోధన్**

స్థానిక బోధన్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ డి. నాగరాజ్ నాయకులు యన్. బాల్ రాజ్, తల్లారే సంజయ్, మావురం శ్రీకాంత్ మాట్లాడుతు స్థానిక బోధన్ పట్టణం, డివిజన్ వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే యాజమాన్యలు పరిష్కరించాలి, ప్రతి విద్యాసంస్థలో విద్యార్థులకు సరిపడా మౌలిక సౌకర్యాలు కల్పించాలి. అధిక ఫీజుల దోపిడీని ఆపివేయాలి. వచ్చే మర్చి 10 పరీక్షల్లో ర్యాంకులే లక్ష్యంగా పెట్టుకొని,మాస్ కాపింగ్ జరుపకుండా చూడాలి. నిజాయితీగా కష్టపడి చదివి పరీక్షల్లో పోటీపడే విద్యార్థుల భవిష్యత్తుకు అడ్డుపడకుండా ఉండాలి. ఒకవేళ మాస్ కాపింగ్ కు ఏ విద్యాసంస్థ అయిన పాల్పడితే విద్యార్థి సంఘాలుగా ఊరుకోబోమని



ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నామన్నారు. అదేవిధంగా సాయి ప్రసన్న హైస్కూల్ వ్యాన్ ప్రమాదనికి గురవ్వడం లాంటి చర్యలు ఇకపై జరగకుండా ప్రైవేట్ యాజమాన్యాలు బాధ్యత యుతంగా వ్యవహారించాలి, ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులను, వ్యాన్‌లను, టాటా ప్యాసింజర్ ఆటోలలో స్కూల్స్ కి విద్యార్థులను తరలించకూడదని, ఈ సమస్యపై ఆర్‌టివో వెంటనే ఆయా విద్యాసంస్థల్లో కండిషన్ లేని వాహనాలను సిజ్ చేయాలన్నారు. అదేవిధంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉన్నటువంటి సమస్యలను తెలుసుకోవడం కోసం సమాచార హక్కు చట్టం కమిషనర్ రాష్ట్ర కార్యాలయానికి త్వరలో హైదరాబాద్ కి వెళ్లి కమిషనర్‌ని కలవబోతున్నాం. బోధన్ పట్టణం, డివిజన్ స్థాయి విద్యాసంస్థల వివరాలు పరిపూర్ణంగా ఇవ్వాలని విద్యార్థి సంఘాల బోధన్ జేఏసీ నుండి కమిషనర్?ని కోరడం జరుగుతుందని ఆ తరువాత తదుపరి కార్యాచరణ జేఏసీగా ప్రకటించి, విద్యాసంస్థల్లో పని చేస్తున్నా ప్రతి ఎంప్లాయ్ కి హెల్త్ కార్డ్స్ విషయాలపై, తరగతుల నిర్వహణ, వాహనాల రినివల్స్ వంటి అనేక సమస్యలపై పోరాడుతామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు రాజు, గంగా ప్రసాద్, ఉదయ్, సంజీవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్య నికేతన్ పాఠశాలలో రహదారి భద్రతపై క్విజ్ పోటీలు

**-రవాణా శాఖ అధికారి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని కామారెడ్డి పట్టణంలోని విద్యానికేతన్ పాఠశాలలో రహదారి భద్రత ఇతివృత్తంపై క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ క్విజ్ పోటీలలో వివిధ విద్యాసంస్థల నుంచి వచ్చిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రహదారి భద్రతకు సంబంధించిన తమ పరిజ్ఞానాన్ని పరీక్షించుకున్నారు. ఈ సందర్భంగా సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు కె. ఉదయ్ కుమార్, శ్రవణ్ మరియు స్నిగ్ధ మాట్లాడుతూ, విద్యార్థులు రహదారి భద్రతపై ప్రదర్శించిన అవగాహన, ప్రతిభ అభినందనీయమని పేర్కొన్నారు.క్విజ్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రహదారి భద్రత మాసోత్సవాల ముగింపు రోజున ఉన్నతాధికారుల చేతుల మీదుగా జ్ఞాపికలు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి వేదికగా నిలిచిన విద్యానికేతన్ పాఠశాల యాజమాన్యానికి జిల్లా రవాణా శాఖ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## విదేశీ వద్దు.. స్వదేశీ ముద్దు

**- సౌత్ క్యాంపస్ లో స్వదేశీ రన్ ప్రారంభం**

**సూర్య- బిక్కనూర్**




మండలంలోని స్థానిక బి టి ఎస్ చౌరస్తా వద్ద ఉన్న తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని దక్షిణ ప్రాంగణంలో శనివారం యువజన వారోత్సవాల్లో భాగంగా స్వదేశీ వస్తువులను వినియోగించి ప్రోత్సహించాలని ఉద్దేశంతో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో స్వదేశీ టు కే రన్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్ జెండా ఊపి రన్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వదేశీ వస్తువుల వినియోగం వల్ల దేశం సురక్షితంగా ఉంటుందని,స్వదేశీ భావన అనేది మన జీవితంలో భాగం కావాలన్నారు. మనం వాడే వస్తువులు, వ్యాపారాలలో స్థానిక స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల స్వాలంబనగా దిశగా తీర్చిదిద్దబడుతుందని , యువతకు నూతన ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.ప్రతి ఇల్లు స్వదేశీ, ప్రతి యువకుడు స్వదేశీ భావనను కలిగి ఉండి విదేశీ ఉత్పత్తులకు బదులు స్వదేశీ ఉత్పత్తులను వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ అంజయ్య,డాక్టర్ హరిత, రన్ సమన్వయకర్త డాక్టర్ నారాయణగుప్తా,హాస్టల్ వార్డెన్ డాక్టర్ సునీత, డాక్టర్ మోహన్ బాబు, డాక్టర్ సబిత,డాక్టర్ ప్రతిజ్ఞ, డాక్టర్ నాగరాజు,ఏ పి ఆర్ ఓ డాక్టర్ సరిత, డాక్టర్ రమాదేవి, డాక్టర్ నిరంజన్, శ్రీకాంత్, డాక్టర్ పోతన్న, డాక్టర్ సునీల్, డాక్టర్ కనకయ్య విద్యార్థులు పాల్గొన్నారు

## సమగ్ర శిక్ష కార్యక్రమం

**సూర్య బీబీపే**




మండలంలోని తిమ్మయ్య గారి సుశీల నారాయణరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో తెలంగాణ సమగ్ర శిక్షా కార్యక్రమంలో భాగంగా కిశోర భద్రత మరియు సాధికారత అవగాహన కార్యక్రమం విజయవం తంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో లింగ సమానత్వం, ప్రతీ బాలిక విద్యను పొందడం, రక్షణ, సమనత్వంతో కూడిన అవకాశాలను పొందడం, బాలిక తన కలలను సాకారం చేసుకోవడం తదితర అంశాలపై అవగాహన కల్పించబడింది .కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మూల రవీంద్ర రెడ్డి అధ్యక్షత వహించగా, ఉపాధ్యాయులు సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు స్నేహపూర్వకంగా వివిధ అంశాలను వివరించి, సందేహాలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యతో పాటు విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు, భద్రతా అవగాహన పెంపొందించడం అత్యంత అవసరం. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడతాయి అని తెలిపారు.

## డైరీ ఫారం ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య బీబీపేట**



మండల కేంద్రం లో శనివారం నాడు డ్వాక్రా మహిళలకు ఇచ్చిన రుణాల ద్వారా 14 మంది సభ్యులు ఒక్కొక్కరు 1.5 లక్షల రూపాయలతో కలిపి, 21 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసుకున్న క్షీర సాగరం డైరీ ఫామ్ – గొర్ల పెంపకం (80 గొర్లు, మేకలు), 8 గేదెలు మరియు 2 ఆవుల ద్వారా పాల ఉత్పత్తి, ఫ్లోరి కల్చర్ పనుల ను ప్రారంభోత్సవం చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏదుల్ల సాత్విక సాయినాథ్,శ్రీనిధి రాష్ట్ర కోశాధికారి సదాల ప్రవంతి, ఐకేపీ డీపీఎం సురేష్ బాబు, ఏపీఎం శ్రీనివాస్, ఐకేపీ సీసీలు,కోనాపూర్ సర్పంచ్ చెప్యాల రాజేష్,ఉప్పసర్పంచ్ గరిగే శేఖర్, డాక్టర్ సంతోష్ గౌడ్, బీజేపీ నాయకులు పోసు శివ కుమార్, సూరు సురేష్, బట్టుపల్లి రంజిత్,బట్టుపల్లి రాములు,ఉప్పు నారాయణ, బట్టు భరత్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడే జాతీయ ఓటరు దినోత్సవం

**- యువ ఓటర్ల కు సన్మానం - తహసిల్దార్ ప్రేమ్ కుమార్**

**సూర్య ఎల్లారెడ్డి**



జాతీయ ఓటర్ల దినోత్సవమును పురస్కరించుకొని, నేడు ఆదివారం ఉదయం 9:00 గంటలకు వివిధ శాఖల అధికారులతో పాటు విద్యార్థులతో స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ వుంటుందని తహసిల్దార్ ప్రేమ్ కుమార్ శని వారం ఒక ప్రకటనలో తెలిపారు ఆయన మాట్లాడుతూ గాంధీ విగ్రహం వద్ద మానవహారం, ఓటర్ ప్రతిజ్ఞ కార్యక్రమం వుంటుందని అనంతరం తహసీల్దార్ కార్యాలయం లో ఎంపిక చేయబడిన యువ ఓటర్ల తో పాటు సీనియర్ ఓటర్లకు సన్మాన కార్యక్రమం వుంటుందని తెలిపారుఈ కార్యక్రమం లో అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పాఠశాల చుట్టూ చెత్తను తొలగించిన నాయకులు

**సూర్య కామారెడ్డి టౌన్**




కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలో 12th వార్డు చిన్నోళ్ల సుధారాణి రజినీకాంత్ దీజీా నాయకులు ఆధ్వర్యంలో రానున్న గంతంత్ర దినోత్సవం వేడుకలను దృష్టి లో ఉంచుకొని దేవునిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రహరీ ఆవరణం లో మొలచిన పిచ్చి మొక్కలను చెత్త ను jcb సాయంతో తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమం లో చిన్నోళ్ల రజినీకాంత్ తో పాటు రాజు పాటిల్, చిన్నోళ్ల రామకృష్ణ , పెద్దోళ్ల గోపాల్ ఆనంద్ రావు , సరికొండ ప్రభాకర్ కంటలే రజినీకాంత్, బోజనపూ రాజు , రాము తదితరులు పాల్గొన్నారు.

## ఇందూరు ప్రైమరీ హై స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన సదస్సు

**సూర్య బోధన్**



నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఇందూరు ప్రైమరీ హై స్కూల్ లో విద్యార్థులకు అవగా హన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్య ప్రాముఖ్యత, క్రమశిక్షణ, మంచి అలవాట్లు, మొబైల్ ఫోన్ వినియో గంలో జాగ్రత్తలు, భవిష్యత్తు లక్ష్యాలపై స్పష్టత వంటి అంశాలపై అవగా హన కల్పించారు. సదస్సులో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ క్రమశిక్షణతో ముందుకు సాగితే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని తెలిపారు. మొబైల్ ఫోన్లను అవసరమైన మేరకే ఉపయోగించి, సమయాన్ని వృథా చేయకుండా చదు వుపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు హితవు పలికారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏసీపీ శ్రీనివాస్, సీఐ శ్రీ వెంకట్ నారాయణ, ఆర్టీవో సీఐ శ్రీనివాస్, ఎస్సై ప్రభాకర్ పాల్గొని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. అలాగే ఇందూరు హై స్కూల్ ప్రతినిధి కిషోర్ తదితరులు పాల్గొన్నారు. సదస్సులో పాఠశాల సిబ్బంది, స్థానిక ప్రముఖులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గణతంత్ర దినోత్సవం రోజు ఆయా పాఠశాలల పిల్లలకు బహుమతులు అందజేసిన యువ నాయకుడు నరేష్ పీకే

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల పరిధిలో గల వివిధ గ్రామాలలోనీ 4 ప్రాథమిక పాఠశాలల్లో ( అజామాబాద్, తిమ్మారెడ్డి, అన్నసాగర్, తిమారెడ్డి తండా ) లలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులందరికీ జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆట పోటీలు నిర్వహించినట్లు ఉన్న సాగర్ గ్రామ యువ నాయకుడు నరేష్ పీకే శనివారం తెలిపారు మాట్లాడుతూ ఆటల పోటీల్లో గెలుపొందిన పిల్లలకు పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి, 100% హాజరు కలిగిన వారికి, ఎంపిక చేసి బహుమతులను ఉపాధ్యాయులకు అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ జనవరి 26న జరగబోయే గణతంత్ర వేడుకల్లో ఈ బహుమతులు ప్రధానం చేయవలసిందిగా వివిధ పాఠశాలల ఉపాధ్యాయ బృందాన్ని కోరారు

## గోలి లింగాల లో మురికి కాలువల శుభ్రం చేయించిన సర్పంచ్

**- బుర్రకాయల రోజా బాబు**

**సూర్య , నాగిరెడ్డిపేట్**



మండలంలోని గోలి లింగాల గ్రామం లో సర్పంచ్ బుర్రకాయల రోజా బాబు, ఉప సర్పంచ్ రవికుమార్ తో కలిసి గ్రామ వీధులలో మురికి నీరు నిలవకుండా ప్రధాన కాలువలో పేరుకు పోయిన చెత్తాచెదారాన్ని పారిశుద్ధ్య కార్మికులతో శనివారం శుభ్రం చేయి ంచినట్లు సర్పంచ్ బుర్రకాయల రోజా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావా లని ఆమె కోరారు. ప్రజల సమస్యలు తెలుసు కుని వాటిని సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్. బాబు, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ కానిస్టేబుల్ ను పరామర్శించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**
నిజామాబాద్ నగర శివారులో తనిఖీలు నిర్వహిస్తున్న సందర్భంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తులు కారుతో ఢీకొట్టిన సంఘటనలో తీవ్రంగా గాయపడి నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ జి.సౌమ్యను కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి ఆసుపత్రి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సౌమ్య కుటుంబ సభ్యులను కలిసి వారికి ధైర్యం చెప్పారు. సౌమ్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.విధి నిర్వహణలో ఉన్న ఎక్సైజ్ వుమెన్ కానిస్టేబుల్ పై హత్యాయత్నానికి పాల్పడడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని, బాధ్యులైన వారికి కఠిన శిక్ష పడేలా చూడాలని పోలీస్ కమిషనర్ ను కోరతామని అన్నారు. సౌమ్య వెంటిలేటర్ పై ఉన్నారని, ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉన్నప్పటికీ



48 గంటల పాటు అబ్జర్వేషన్ లో ఉంచాలని వైద్యులు తెలిపారని కలెక్టర్ వెల్లడించారు. సౌమ్య ఆరోగ్యం సహకరించిన వెంటనే ఉన్నత స్థాయి వైద్యం కోసం హైదరా బాద్ కు తరలించేలా ఏర్పాట్లు చేశామని, ఆమె వైద్యం కోసం అయ్యే ఖర్చును ప్రభుత్వ పరంగా అందించడం జరుగుతుందని తెలిపారు. కాగా, సంఘటన జరిగిన వెంటనే ఘటనా స్థలంలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ స్వప్న తక్షణమే స్పందించి సౌమ్యకు సి.పి.ఆర్ చేయడం ఎంతగానో ఉపకరించిందని ఈ సందర్భంగా స్వప్నను కలెక్టర్ అభినందించారు. కలెక్టర్ వెంట ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, సూపరింటెండెంట్ మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

**-విధి నిర్వహణలో స్వీయ భద్రత పాటించాలి**
కాగా, ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు అందరూ విధి నిర్వహణ సమయంలో స్వీయ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి హితవు పలికారు. అభివృద్ధి పనుల ప్రగతిపై కలెక్టరేట్ లో శనివారం అధికారులతో సమీక్ష నిర్వహించిన సందర్భంగా కలెక్టర్ ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య ఘటనను ప్రస్తావించారు. విధి నిర్వహణలో ఉన్న తరుణంలో హత్యాయత్నానికి గురై తీవ్రంగా గాయపడిన సౌమ్య ఘటన తనను ఎంతగానో కలిచివేసిందని అన్నారు. విధులు నిర్వర్తించే సమయాలలో ఉద్యోగులు అందరూ తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## టపాసులు అక్రమంగా నిలువ ఉంచిన కారణంగా ప్రమాదాలు

**- క్రాకర్స్ వ్యాపారస్తులకుఅవగాహన ఎ ఎస్ పి చైతన్య రెడ్డి**
**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



క్రాకర్స్ అక్రమ నిల్వ కారణంగా అగ్ని ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తెలంగాణ అగ్నిమాపక, విపత్తు ప్రతిస్పందన, అత్యవసర ఌ పౌర రక్షణ శాఖ కామారెడ్డి జిల్లా 22 జనవరి, 2026న తెల్లవారుజామున 02:33 గంటలకు కామారెడ్డి టౌన్?లోని రామమందిర్ రోడ్డులోని శ్రీ గణేష్ సూపర్ మార్కెట్ వద్ద అగ్ని ప్రమాదం జరిగింది.సంఘటన సమయంలో, మంటలు భారీ మంటలు మరియు పెద్ద పెద్ద పేలుళ్లతో వేగంగా పెరుగుతాయి, ఇవి ఆవరణలో అనధికారికంగా ఫైర్ క్రాకర్లను నిల్వ చేయడం వల్ల సంభవించినట్లు కనుగొనబడింది.విషయనివాస ప్రాంతాలకు సమీపంలో ఉన్నందున, ఈ పరిస్థితి ప్రజల జీవితానికి మరియు ఆస్తులకు తీవ్రమైన ముప్పును కలిగిస్తుంది. అయితే అగ్నిమాపక సిబ్బంది శ్రమించి మంటలను అదుపులోకి తీసుకురావడంతో పెద్దగా నష్టం జరగలేదు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసు అధికారుల ఆధ్వర్యంలో అగ్నిమాపక చర్యలు చేపట్టారు. ముందుజాగ్రత్త మరియు నివారణ చర్యగా, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా మరియు ప్రజల భద్రతను కాపాడాలనే లక్ష్యంతో, కామారెడ్డిలోని ఫైర్ స్టేషన్?లో ఏ ఎస్ పి చైతన్య రెడ్డి , కామారెడ్డి కామారెడ్డి జిల్లా అగ్నిమాపక అధికారి సుధాకర్ ఇతర సంబంధిత అధికారుల సమక్షంలో సమావేశం ఏర్పాటు చేయబడింది.

## ఉమ్మడి జిల్లా ఉత్తమ ఆర్టీసీ డ్రైవర్ గా జావీద్

**సూర్య,లింగంపేట్**



ఉమ్మడి జిల్లా ఉత్తమ ఆర్టీసీ డ్రైవర్ గా అబ్దుల్ జావీద్ నిజామాబాద్ అదనపు కలెక్టర్ చేతుల మీదుగా శనివారం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రశంసా పత్రం అందుకున్నారు. కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన అబ్దుల్ జావిద్ 29 సంవత్సరాల 4 నెలలుగా తన విధి నిర్వహణలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చిన అతని ఉద్యోగ బాధ్యతలు గుర్తించి ఉమ్మడి జిల్లా కలెక్టర్ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 2026 జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలను పురస్కరించుకొని ద్వితీయ స్థానంలో బెస్ట్ డ్రైవర్ గా వచ్చినందుకు ఆయనకు శాలువ కప్పి ఘనంగా సన్మానించి అవార్డును అందజేశారు. ఉత్తమ అవార్డును అందుకున్న అబ్దుల్ జావిద్ కు ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జ్యోత్స్న,ఉద్యోగులు, పలువురు అభినందించారు.

## జిల్లా రుణ లక్ష్యం రూ. 7,752 కోట్లు

**-రుణ ప్రణాళికను విడుదల చేసిన కలెక్టర్**
**సూర్య కామారెడ్డి,జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా రుణ ప్రణాళికను రూ.7,752 కోట్లు ఖరారు చేస్తూ జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్ శనివారం విడుదల చేశారు. 20 26 27 సంవత్సరానికి రుణ ప్రణాళికను ఖరారు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం ప్రవీణ్ కుమార్, ఎల్డీఎం చంద్రశేఖర్, డీఆర్డిఏ పిడి సురేందర్, జిల్లా ఆటవీ శాఖ అధికారి కృష్ణ, మెప్మా పిడి శ్రీధర్ రెడ్డి, డి ఎ ఓ, డిహెచ, డి వి హెచ్ ఓ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.





## బాలికల అభ్యున్నతికి కృషి చేయాలి

**-కలెక్టర్ ఇలా త్రిపాఠి**
**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**
బాలికల పట్ల వివక్షతను ప్రదర్శించ చకుండా వారి అభ్యున్నతికి కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిజామా బాద్ నగరంలో చేపట్టిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. పాత కలెక్టరేట్ గ్రౌండ్ నుండి ప్రధాన వీధుల మీదుగా న్యూ అంబేద్కర్ భవన్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. బేటీ బచావో – బేటీ పడావో, బాలికలను రక్షిద్దాం అని నినాదాలు చేస్తూ విద్యార్థినులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ రసూల్ బీ, జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి పవన్ కుమార్, విద్యార్థినులు పాల్గొన్నారు.

## మహిళ సంఘాల పుస్తక నిర్వహణ భేష్

**- జిల్లా ప్రాజెక్టు అధికారి కిరణ్ కుమార్**
**సూర్య వేల్పూర్**





వేల్పూర్ మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో గ్రామ సంఘాల పుస్తక నిర్వహణ ఇంటర్నల్ ఆడిట్ తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. మండలంలోని 34 గ్రామ సంఘాల పుస్తకాలు వెరిఫికేషన్ చేసి ఆన్లైన్ లో అప్రూవల్స్ ఇవ్వడం ఇచ్చారు. అనం తరం సిబ్బంది తో మాట్లాడుతూ గ్రామ సంఘాల మరియు స్వయం సహాయక సంఘాల లావాదేవీలు అన్ని ఆన్లైన్ చేయడం జరిగింది కావున గ్రామ సంఘాల మరియు స్వయం సహాయక సంఘాల ట్రాన్సాక్షన్స్ అన్ని ఎప్పటికప్పుడు ఆన్లైన్లో ఎంట్రీ చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏపిఎం బత్తుల మాణిక్యం సీసీలు వెన్న మురళి సాయన్న మార్వాడి రాధా సరళ మగిడి లక్ష్మి సునీత మండల సమాఖ్య అకౌంటెంట్ మహేష్ అన్ని గ్రామాల వివోఏలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ

**-మున్సిపల్ చైర్మన్ పద్మశ్రీకాంత్**
**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పదో వార్డులో శనివారం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ పాల్గొన్నారు పాల్గొన్న న్నరు సీఎంఆర్ఎఫ్, (ముఖ్యమంత్రి సహాయ నిధి) నుండి 30 వేల ఐదువందలు రూపాయల చెక్కును కుర్మ రాజు తరపు న అతని భార్యకు అందజేశారు అనంతరం ఆయన మాట్లాడారు ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్యే మదన్మోహన్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమా లకు ఎంతోమంది పార్టీలో చేరుతున్నారని తెలిపారు మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి మన ఎల్లారెడ్డి నీ అభివృద్ధి బాటలో నడిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## నేడు కళ్యాపూర్ లో వెంకటేశ్వర కళ్యాణోత్సవం

**సూర్య రెంజల్**





నేడు మండలంలోని కళ్యాపూర్ లో శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని మరియు రథసప్తమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గాండ్ల నాగరాజు తెలిపారు. శనివారం రోజున వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని మహా యజ్ఞ హోమ కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రోచ్ఛరణల ద్వారా నిర్వహించడం జరిగిందని అన్నారు. ఆదివారం రోజు వెంకటేశ్వర స్వామి కి ఉదయం నుండి అభిషేకాలు, అర్చనలు తోపాటు స్వామి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించడం, అనంతరం భక్తులకు అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. సాయంకాలం పల్లకి ఊరేగింపు, తిరిగి సోమవారం సత్యనారాయణ వ్రతం కార్యక్రమంతో ముగింపు చేపట్టనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకలకు మండలంలోని చుట్టుపక్క గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఆ భగవంతుని ఆశీస్సులను పొందాలని కోరారు. గ్రామ అభివృద్ధి కమిటీ మరియు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

## నాందేడ్ కు బయలు దేరిన సిఖిలిఘర్లు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల సిఖిలిఘర్లు,హిందువులు శనివారం నాందేడ్ గురుద్వార్ కు బయలు దేరినట్లు సిఖిలిఘర్ల మండల అధ్యక్షుడు రెడ్డి సింగ్ తెలిపారు.హిందూ దర్మం కోసం ప్రాణత్యాగం చేసిన బహదూర్ సింగ్ 350 వ శతాబ్ది ఉత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు వెళుతున్నామన్నారు.ఈ సందర్భంగా రెడ్డి సింగ్ మాట్లాడుతూ మత మార్పిడిలను ఎదిరించి హిందూ ధర్మాన్ని రక్షించేక్రమంలో బలిదానంతో ప్రాణత్యాగం చేసిన గొప్ప వీరుడు గురు తేగ్ బహదూర్ సింగ్ అన్నారు.అయన త్యాగం వల్ల హిందూ ధర్మం కాపాడబడ్డాయి అన్నారు.గురు తేగ్ బహదూర్ సింగ్ శతాబ్ది ఉత్సవ వేడుకల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామని అయన పేర్కొన్నారు.ఈ ఉత్సవ వేడుకల్లో వివిధ రాష్ట్రాల భక్తులు పాల్గొనబోతున్నారని తెలిపారు. నాందేడ్ బయలు దేరిన వారు దిలీప్ సింగ్,కమల్ సింగ్, రాంసింగ్, ఠాగూర్ సింగ్,ఇందర్ సింగ్, కత్తర్ సింగ్, బల్బీర్ సింగ్,జగ్జీత్ సింగ్,అర్జున్ సింగ్,శివా సింగ్, తిరుమల సంగన్న,కర్నేల్ సింగ్,కామారెడ్డి జిల్లాలోని వివిధ మండలాల సిఖిలిఘర్ల పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## సర్పంచుల ఫోరం అధ్యక్షుడిని ఎన్నుకోలేదు

**సూర్య- బిక్కనూర్**



మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిని ఇంకా ఎన్నుకోలేదని, మండల సర్పంచులు శనివారం ప్రకటించారు. కొందరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిని ఎన్నుకు న్నట్లు ఒక పత్రికలో కథనాలు రాయడం అవాస్తవం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాలు తెలుసుకోకుండా ఏది పడితే అది రాస్తే సదరు విలేఖరి అని చెప్పుకునే వ్యక్తిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. సర్పంచుల ఫోరం అధ్యక్షుడిని ఫిబ్రవరిలో ఎన్నుకుంటా మని వారు ప్రకటించారు. తప్పుడు కథనాలు నమ్మవద్దని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కుంట లింగారెడ్డి, మంజుల సంజీవరెడ్డి, గంగయ్యగారి నర్సింలు, మేకల రాములు, లింగారెడ్డి, జ్యోతి సంతోష్ గౌడ్, గంధం భూమయ్య, మండలంలోని 14 గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం ప్రతిజ్ఞ చేసిన తాసిల్దార్ సిబ్బంది

**సూర్య ఎల్లారెడ్డి**



జాతీయఓటర్ దినోత్సవ ప్రతిజ్ఞ, కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎల్లారెడ్డి తహసిల్దార్, ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది తో పాటు ఓటరు ప్రతిజ్ఞ చేశారు.అనంతరం ప్రతిజ్ఞ లో తాసిల్దార్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ “భారత పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై శాశ్వత విశ్వాసం కలిగి, మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను , స్వేచ్ఛాయుతమైన, న్యాయమైన శాంతియుత ఎన్నికల గౌరవాన్ని కాపాడుతామని ప్రతి ఎన్నికలలో నిర్భయంగా మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఏదైనా ప్రేరేపణల ప్రభావానికి లోనుకాకుండా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము”.అని తహసిల్దార్ ప్రేమకుమార్ నాయబ్ తహసిల్దార్ శ్రీనివాస్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ వాణి, జూనియర్ అసిస్టెంట్ లావణ్య, వెంకటలక్ష్మి, శ్రీకాంత్,శశి సుమన్ మణిదీప్ రెడ్డి,, గ్రామ పరిపాలన అధికారులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండలంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా.

**- కళ్యాణ లక్ష్మి పథకం చెక్కుల పంపిణీ - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య - కథలాపూర్**

మండలంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని సిరికొండలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పేద ప్రజల కోసం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మార్చిన ఇందిరమ్మ రాజ్యంలో గత ప్రభుత్వం అమలు చేసిన ఒక్క పథకాన్ని రద్దు చేయకుండా అమలు చేస్తున్నామని తెలిపారు. పది సంవత్సరాల గత ప్రభుత్వం ఇవ్వని రేషన్ కార్డులు మా ప్రభుత్వం సన్న బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నట్టు



తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల 61 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు చేసిందని గుర్తు చేశారు. 27 లక్షల 83 వేల అదనపు ఇంటి సభ్యులను రేషన్ కార్డులలో నమోదు చేసినట్టు చెప్పారు. నీరు పేదలకు పక్కా ఇంటి నిర్మాణం కోసం వారి స్వంత ఇంటి కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఒకో నియోజక వర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల కోసం రూ: 200 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. సూరమ్మ ప్రాజెక్టు కుడి ఎడమ కాలువ భూ సేకరణ పూర్తి అయ్యిందని, పనుల్ని త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. అనంతరం మండల కేంద్రంలో చర్చి 25వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు వినోద్ కుమార్, ఎం పి డి వో శంకర్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ పూంద్ర నారాయణ రెడ్డి, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సూరంపేట బీట్ లో ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ సర్వే

**సూర్య కొడిమ్యాల**

కొండగట్టు సెక్షన్ పరిధిలో గల సూరంపేట బీట్ లో అటవీశాఖ ఆధ్వర్యంలో శనివారం ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేట్ సర్వే ప్రారంభమైంది. ఈ సర్వే ప్రతి నాలుగేళ్లకోసారి జరుగుతుందని జిల్లా అటవీశాఖ అధికారి రవిప్రసాద్ తెలిపారు. ఎఫ్ఆర్ఓ గులాం మొయినోద్దీన్ తో కలిసి సర్వేను పరిశీలిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొదటి మూడు రోజులు శాఖాహార జంతువులను, తర్వాతి మూడు రోజులు మాంసాహార జంతువులను లెక్కిస్తారని తెలిపారు. అటవీ ప్రాంతంలో మనుబోతు, కొండగొర్రె, ఎలుగుబంటి, దుప్పి తదితర అటవీ జంతువుల ఆనవాళ్లను గుర్తించాల్సి ఒదిగా సిబ్బందికి సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని జంతువులకు నీటికొరత లేకుండా సాసర్ పిట్స్ ఏర్పాటు చేయాలని, అగ్ని ప్రమాదాల నుండి అడవులను రక్షించడంలో ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మౌనిక, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, బేస్ క్యాంప్ మహేందర్, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తుకు పునాది బాలికలు.

**- బాలికల చదువు కోసం వారి అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది - నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ వెల్లడి**

**సూర్య ఇందూరు**

దేశ అభివృద్ధికి పునాది బాలికలని, బాలికల చదువు కోసం వారి అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో ఉమెన్, చిల్డ్రన్, డిజబుల్డ్, సీనియర్ సిటిజన్ శాఖ వారి ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలపై దాడులు లేని సమాజాన్ని సాధించుకుందామని.. వారికి ఉన్న హక్కులను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఆడపిల్లలను





సంరక్షించుకుందాం వారికి మంచి జీవితాలను ఇద్దామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. బాలికలు అంటే భవిష్యత్ తరాలకు పునాది అని ఆయన అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం బేటీ బచావో బేటీ పడావో పథకం ద్వారా బాలికల సంరక్షణ, విద్యకు పెద్దపీట వేస్తుందని అలాగే బాలికల భవిష్యత్తు భద్రత కోసం సుకన్య సమృద్ధి యోజన, పోషకాహారం కోసం పీఎం పోషణ్ పథకం, గ్రామీణ ప్రాంతాల్లో బాలికల విద్య కోసం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు మరియు పదోతరగతి తర్వాత చదువు కొనసాగించేందుకు జాతీయ బాలికల విద్య ప్రోత్సాహక పథకం వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని వాటిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎమ్మెల్యే గారు సూచించారు. బాలికలు చదువుకుంటే ఒక కుటుంబమే కాదని ఒక తరానికి మార్గం నిర్దేశకం అవుతారని ఆయన అన్నారు. దయచేసి బాలికల తల్లిదండ్రులు వారి చదువుల విషయంలో నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరిని చదివించాలని తల్లిదండ్రులకు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అప్పుడే ప్రతి ఒక్కరు అభివృద్ధి పథానా నడుస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ చైల్డ్ రైట్స్ కమిషన్ మెంబర్ పద్మ లత, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ రసూల్ బి, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ ఆఫీసర్ పవన్ కుమార్, సిడిపిఓలు సౌందర్య, పద్మ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సమాజం పట్ల అవగాహన పెంచుకోవాలి

**సూర్య, హుజురాబాద్ రూరల్.**

విద్యార్థులు కేవలం చదివే కాకుండా సమాజం పట్ల అవగాహన పెంచుకోవాలని హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కే. లింగారెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ మండలం శాలపల్లి – ఇందిరానగర్ గ్రామంలో జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం లో అవగాహన కార్యక్రమం జరిగింది. గ్రామంలో వాలంటీర్లు రోడ్లను మోరీలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడిగూటి కిరణ్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.రమేష్, వైస్ – ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ఓదేలు కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎంబాడి రవి, లోఖండే రవీందర్, అధ్యాపకులు గణేష్, మాదవి, రాజేంద్రం, కిరణ్ కుమార్, రాజ కుమార్ పి. రవి ప్రకాష్ రావు, శ్రీకాంత్, సాయికుమార్, అరుణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి మున్సిపాలిటీ 12వ వార్డులో ఎమ్మెల్యే మదన్ మోహన్ విస్తృత పర్యటన

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ 12వ వార్డులో ఎమ్మెల్యే మదన్ మోహన్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు, స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా 12వ వార్డులో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. ముఖ్యంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ పనుల పురోగతిని పరిశీలించి, నాణ్యతతో పాటు పనులను వేగవంతం చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు.

వార్డులో మౌలిక వసతులు వేగంగా అభివృద్ధి చెందుతున్నందుకు స్థానిక ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కృషిని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎల్లారెడ్డి



పట్టణం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. బస్ స్టాండ్ అభివృద్ధి, మినీ ట్యాంక్ బండ్, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, మార్కెట్?లో షాపింగ్ కాంప్లెక్స్?ల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు పట్టణంలో కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తోందని స్పష్టం చేశారు. అదేవిధంగా, సేవాలాల్ జగదంబ మాత ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయం తప్పకుండా ఉంటుందని హామీ ఇచ్చారు. రాబోయే మూడు సంవత్సరాల్లో ఎల్లారెడ్డి పట్టణ రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని అన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని, ఎల్లారెడ్డి పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొన్నారు

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని మంత్రి కి వినతి

**సూర్య, రాయికల్**

రాయికల్ పట్టణంలో విలేకరులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని, అట్టి స్థలంలో ఇండ్లు మంజూరు చేయాలని, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కు స్థలం కేటాయించాలని కోరుతు రాయికల్ ప్రెస్ క్లబ్ (జె ఎ సి) సభ్యులు కార్మవర్గం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. రాయికల్ పట్టణం లోని డబుల్ బెడ్ రూమ్ దగ్గర ఖాళీగా ఉన్న దాదాపు రెండు ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఖాళీగా ఉందని, అట్టి భూమిలో అనేక సంవత్సరాల నుండి జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కోసం కోరుతున్నప్పటికీ స్పందన లేదని, అనేక మంది జర్నలిస్టులు స్వంత ఇల్లు లేక అద్దె ఇండ్ల లో కాలం వెల్లదీస్తున్నారని తమరు స్పందించి ఖాళీగా ఉన్న అట్టి స్థలాన్ని కేటాయించ గలరని కోరారు. ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కొరకు తహసిల్దార్ కార్యాలయం రోడ్ లో ఉన్న బస్టాండ్ వద్ద ఖాళీగా ఉన్న స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతకుంట సాయికుమార్, ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య, కోశాధికారి కడకుంట్లజగదీశ్వర్, ఉపాధ్యక్షులు సింగని శ్యామ్ సుందర్ యాచామనేని కిరణ్ బాబు, సహ కార్యదర్శి తిరుమల శంకర్ గౌరవ అధ్యక్షులు సయ్యద్ రసూల్, మాజీ అధ్యక్షులు వాసరి రవి, మాజీ కోశాధికారి మచ్చ శేఖర్, సభ్యులు అందె రంజిత్ తీగుల్ల గోపి, గన్నవరం గంగాధర్, ఒరగంటి భీమ్ రాజ్ అనుపురంలింబద్రి ఎండి ఇర్ఫాన్ గట్టుపల్లి నరేష్, గంట్యాల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డిలో సివిల్ సప్లై కార్యాలయంలో ఎసిబి విస్తృత తనిఖీలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో అవినీతి నిరోధక శాఖ అధికారులు విస్తృత తనిఖీలు చేపడుతున్నారు శనివారం కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో శాఖ కార్యాలయంలో ఫైళ్లను తనిఖీ చేయడంతో పాటు సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు ఉదయం నుంచి సోదాలు కొనసాగుతున్నాయి పూర్తి వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు కార్యాలయ సిబ్బందిని ప్రశ్నిస్తూ వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఈ సోదాలలో ఏసీబీ డీఎస్పి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సమాచారం.



# బాలికల హక్కుల రక్షణ కల్పించడంలోజిల్లా న్యాయ సేవాధికార సంస్థ ముందుంటుంది

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, నాగరాణి**

**సూర్య కామారెడ్డి, జిల్లా ప్రతినిధి**

బాలికల హక్కుల రక్షణ కల్పించడంలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ముందుంటుందని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి నాగరాణి అన్నారు. శనివారం కామారెడ్డి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల భద్రతను హక్కులను నిరంతరం సమాజంలో అవగాహన చేసి న్యాయ సౌలభ్యాన్ని అందిస్తుందన్నారు. ప్రతి బాలికకు సమాన అవకాశాలు అందించడం ద్వారా సమాజంలో సమానత్వం మహిళా సాధికారతను నిజంగా సాధించగలమని అన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యం బాలికల సమగ్ర అభివృద్ధికి పునాదిగా ఉంటుందన్నారు. మంచి ఆరోగ్యం ఉన్నప్పుడే విద్యలో జీవితంలో విజయం సాధించగలరని అన్నారు. ప్రతి బాలికలో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే వారిలో ఆత్మవిశ్వాసం పెరిగి నాయకత్వ గుణాలు వికసిస్తాయని అన్నారు. మహిళ సాధికారతకు నిజమైన మార్గమని తెలిపారు. పోక్సో చట్టం బాలికలను లైంగిక వేధింపులు దుర్వినియోగం హింస నుండి రక్షించడానికి రూపొందించ బడిన ముఖ్య చట్టమని అన్నారు. బాలికలపై జరిగే ఏ చిన్న వేధింపులు కూడా మౌనంగా భరించకూ డదని అలాంటి ఘటనలు జరుగుతే వెంటనే తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పోలీస్ హెల్ప్ లైన్ 15100, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు సమాచారం అందించాలని సూచించారు. బాలికలు ఎలాంటి భయం లేకుండా తమ సమస్యలను తెలుపాలని కోరారు. చట్టంపై అవగాహన కలిగి ఉండటం వల్ల భద్రతకు అత్యంత కీలకమని అన్నారు. డి ఎల్ ఎస్ ఏ, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీస్, సిడబ్ల్యుసి, విద్యాశాఖ మధ్య సమన్వయంతో బాలల కుల పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. బాలికల భద్రత హక్కుల పరిరక్షణ మరింత బలపడుతుందని తెలిపారు. ప్రమాదంలో ఉన్న జిల్లాలను గుర్తించడం బాల్య వివా బాధిత పిల్లలను రక్షణ కల్పించడం కేసుల్లో బాధితులకు




చట్టపరమైన వైద్య మానసిక సాయం అందించడం పిల్లలను సురక్షిత వాతావరణంలో పునరావాసం చేయడం లో ఎంతో అంకితభావంతో పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి స్రవంతి, సి డబ్ల్యు సి నెంబర్ స్వర్ణలత, మండల విద్యాశాఖ అధికారులు ఎల్లయ్య రమణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, డిఎలసిఎస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

, కామారెడ్డి ఆధ్వర్యంలో నేషనల్ గర్ల్ చైల్డ్ డే సందర్భంగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, కామారెడ్డి లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టి. నాగరాణి, డీఎలస సెక్రటరీ, కామారెడ్డి హాజరై చిన్నారుల హక్కులు, సమానత్వం, విద్య,మహిళల సాధికారతపై ప్రసంగించారు. ఈ సందర్భంగా టి. నాగరాణి మాట్లాడుతూ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ బాలికల హక్కుల రక్షణలో ఎల్లప్పుడూ ముందుంటుంది. బాలికల రక్షణ చట్టం, బాలికల విద్యా హక్కులు వంటి చట్టాల అమలు, ఫ్రీ లీగల్ సలహాలు మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా బాలికల భద్రతను, హక్కులను నిరంతరం సమాజంలో అవగాహనా చేసి న్యాయసౌలభ్యాన్ని అందిస్తోంది. ప్రతి బాలికకు సమాన అవకాశాలు అందించడం ద్వారా సమాజంలో సమానత్వం మరియు మహిళా సాధికారతను నిజంగా సాధించగలం" అని అన్నారు. అలాగే, శారీరక మరియు మానసిక ఆరోగ్యం బాలికల సమగ్ర అభివృద్ధికి పునాదిగా ఉంటుందని, మంచి ఆరోగ్యం ఉన్నప్పుడే విద్యలో, జీవితంలో విజయం సాధించగలరని పేర్కొన్నారు. ప్రతి బాలికలో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే, వారి లో ఆత్మవిశ్వాసం పెరిగి, నాయకత్వ గుణాలు వికసిస్తాయని, అదే మహిళా సాధికారతకు నిజమైన మార్గమని ఆమె తెలిపారు. ౌూజుూ చట్టం బాలికలను లైంగిక వేధింపులు, దుర్వినియోగం మరియు హింస నుంచి రక్షించడానికి రూపొందించబడిన ముఖ్యమైన చట్టమని తెలిపారు. బాలికలపై జరిగే ఏ చిన్న వేధింపును కూడా మౌనంగా భరించకూడదని, అలాంటి ఘటనలు జరిగితే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీస్ లేదా చీూాూా హెల్ప్ లైన్ 15100 లేదా చైల్డ్ హెల్ప్?లైన్ 1098 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. బాలికలు ఎలాంటి భయం లేకుండా తమ సమస్యలను తెలియజేయగలగాలని, చట్టంపై అవగాహన కలిగి ఉండటం వారి భద్రతకు అత్యంత కీలకమని అన్నారు. DLSA, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీస్, జఔజ, విద్యా శాఖ మధ్య సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోందని బాలికల భద్రత, హక్కుల పరిరక్షణ మరింత బలపడుతోందని తెలిపారు. ప్రమాదంలో ఉన్న చిన్నారులను గుర్తించడం, బాల్య వివాహ బాధిత పిల్లలను రక్షణ కల్పించడం,ౌూజుూ కేసుల్లో బాధితులకు చట్టపరమైన, వైద్య, మానసిక సహాయం అందించడం, అలాగే పిల్లలను సురక్షిత వాతావరణంలో పునరావాసం చేయడంలో ఎంతో అంకితభావంతో పనిచేస్తోందని ఆమె ప్రశంసించా రు. కార్యక్రమంలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి స్రవంతి, స్వర్ణలత, మండల విద్యాశాఖ అధికారులు ఎల్లయ్య , రమణ రెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు, స్టాఫ్ , డీఎలస సిబ్బంది, ఇతరులు పాల్గొన్నారు.

## చిరుతల సంచారం..

**- భయాందోళనలో గ్రామస్తులు**

**-అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారుల సూచన**

**- తాండూర్ గేట్ సమీపంలో సంచరించిన చిరుత.**

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండలంలోని అటవీ ప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాగిరెడ్డిపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వాసుదేవ్ అన్నారు. శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో మండలంలోని తాండూర్ గేట్ సమీపంలోని కోళ్ల ఫారం ఏరియాలో చిరుత పులి బోధన్ హైదరాబాద్ ప్రధాన రహదారి దాటి అటవీ లోకి వెళ్తుండగా స్థానిక ప్రజలు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించగా ఎఫ్ ఆర్ వో వాసుదేవ్ అటవీశాఖ సిబ్బందితో కలిసి చిరుత పులి సంచరించిన ప్రాంతానికి వెళ్లి చిరుత పులి పాదముద్రలను, విసర్జితాలను గుర్తించారు. ఈ ప్రాంతంలో సంచరించింది చిరుత పులే అని ఖచ్చితమైన నిర్ధారణ చేసినట్లు ఎఫ్ఆర్వో వాసుదేవ్ తెలిపారు. అటవీ ప్రాంత సమీపంలోని తాండూర్, ధర్మారెడ్డి, బంజార తాండ, లింగంపల్లి కలాన్, బెజం చెరువు తాండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. రైతులు, పశువుల కాపరులు సాయంత్రం 5 గంటల నుండి ఉదయం 7 గంటల వరకు ఒంటరిగా అటవీ ప్రాంతం పరిసరాల్లోని తమ పంట పొలాల వద్దకు వెళ్ళవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రవికుమార్, బీట్ ఆఫీసర్ నవీన్, గోపాల్ తదితరులున్నారు.

## అంగన్వాడిలోనే నాణ్యమైన విద్య..

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ మాధురి**

**సూర్య బాన్సువాడరూరల్**



చిన్నపిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపాల్సిన అవసరం లేదని, అంగన్వాడి కేంద్రాల్లోనే ఆటపాటలతో పాటు నాణ్యమైన ప్రాథమిక విద్య అందిస్తామని ఐసిడిఎస్ సూపర్వైజర్ మాధురి అన్నారు.శనివారం బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర కాలనీ అంగన్వాడి కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈసందర్భంగా చిన్నారుల తల్లులతో సమా వేశం నిర్వహించిమాట్లాడారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం, ఆరోగ్య సంరక్ష ణతో పాటు మంచి విద్య లభిస్తుందని తెలిపారు.ప్రీ--స్కూల్ విద్యలో భాగంగా పిల్లలు నేర్చుకున్న అక్షరాలు, పాటలు, ఆటలను తల్లుల ముందే ప్రదర్శించగా, తల్లులు ఆనందం వ్యక్తం చేశారు. ఈసీడీ (ఋథతీశ్రీఎ జప్త్రఅశ్రీనప్త్రశీశీ ణవజవశ్రీశీజూఎవత్) డే సందర్భంగా తల్లులకు అవగాహన కల్పిస్తూ, పిల్లల సమగ్ర అభివృద్ధిలో అంగన్వాడి పాత్ర ఎంతో ముఖ్యమని మాధురి వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మహాదేవి, హెల్త్ డిపార్ట్?మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశం సురక్షితంగా ఉండాలంటే యువత దృఢంగా ఉండాలి

**-తెలంగాణ సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ సుధాకర్ గౌడ్**

**సూర్య కామారెడ్డి,జిల్లా ప్రతినిధి**




దేశం సురక్షితంగా ఉండాలంటే యువత దృఢంగా ఉండాలని తెలంగాణ సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ సుధాకర్ గౌడ్ అన్నారు. శనివారం తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలో యువజన వారోత్సవాల్లో భాగంగా ఎన?స?స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ దేశం సురక్షితంగా ఉండాలంటే యువత శారీరకంగా మానసికంగా ఆరోగ్యపరంగా దృఢంగా ఉండాలన్నారు. మన జీవితంలో వాకింగ్, యోగ భాగము కావాలన్నారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అంజయ్య మాట్లాడుతూ స్వదేశీ భావన అనేది మన జీవితంలో బాగా కావాలన్నారు. టూ కిరణ్ సమన్వయకర్త డాక్టర్ ఎస్ నారాయణ గుప్తా మాట్లాడుతూ మనం వాడే వస్తువులు వ్యాపారాలలో స్థానిక స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల స్వాలంబన దిశగా తీర్చిదిద్ద పడుతుందన్నారు. యువతకు నూతన ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు. ప్రతి ఇల్లు స్వదేశీ ప్రతి యువకుడు స్వదేశీ భావనలను కలిగి ఉండి విధి ఉత్పత్తుల బదులు స్వదేశం పతులను వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ డాక్టర్ జి సునీత, ప్రొఫెసర్ లు డాక్టర్ మోహన్ బాబు, డాక్టర్ సబిత, డాక్టర్ ప్రతిజ్ఞ, డాక్టర్ నాగరాజు, పిఆర? డాక్టర్ సరిత, డాక్టర్ రమాదేవి, నిరంజన్, శ్రీకాంత్ , డాక్టర్ పోతన్న, డాక్టర్ సునీల్, కనకయ్య, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఢిల్లీ లో జరిగే గణతంత్ర వేడుకలకు తాండూర్ వాసి కుమ్మరి రాజు ఎంపిక

**సూర్య, నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామానికి చెందిన కమ్మరి రాజు అనే వ్యక్తి దేశ రాజధాని ఢిల్లీ లో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనెందుకు ఎంపికైనట్టు స్థానికులు తెలిపారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనెందుకు తెలంగాణ రాష్ట్రం నుండి పలువురు ఎంపిక కాగా, అందులో కామారెడ్డి జిల్లా నాగిరెడ్డి పేట్ మండలంలోని తాండూర్ కు చెందిన కమ్మరి రాజు ఎంపికైనట్టు వారు తెలిపారు.ఇతడు ప్రధానమంత్రి శ్రమ యోగి మందన్ యువజన పథకం క్రింద ఎంపికైనట్టు స్థానికులు తెలిపారు. దీంతో ఆయన శనివారం గణతంత్ర వేడుకల్లో పాల్గోనేందుకు డిల్లీ కి బయలుదేరి వెళ్లినట్టు వారు తెలిపారు.

## రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2026ను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా రాజంపేట మండలంలోని పలు పాఠశాలల్లో రహదారి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు జడ్పీహెచ?స్ బాలురు పాఠశాల మరియు కస్తూరిభ గాంధీ జూనియర్ కళాశాల్లో నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారి ఇర్షాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని తెలిపారు. పాదచారులుగా నడిచే సమయంలో, బస్సులు మరియు ఇతర వాహనాల్లో ప్రయాణించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు సరళమైన భాషలో వివరించారు.అలాగే ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనే బాధ్యతాయుతమైన అలవాటును విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు.

## ఫోటో,వీడియో గ్రాఫర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గంగాధర్ నియామకం


**66 సూర్య కమ్మర్ పల్లి**



ఫోటో మరియు వీడియో గ్రాఫి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కమ్మర్ పల్లికి చెందిన లుక్క గంగాధర్ ను శనివారం నియమించారు.ఈ సందర్భంగా లుక్క గంగాధర్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ కి అలాగే రాష్ట్ర కార్యదర్శి రవి కి మరియు గౌరవ సలహాదారుడు కేదార్ రెడ్డి కి మరియు రాష్ట్ర కార్యవర్గానికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.నా పై నమ్మకం తో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్ల సంక్షేమం కోసం కృషి చేస్తానని,ఫోటో గ్రాఫర్ యొక్క స్థితిగతులు తెలిసిన వ్యక్తిగా వారికోసం కృషి చేస్తాననీ అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఫోటో గ్రాఫర్ కుటుంబ భరోసాలో చేరాలని ఈ సందర్భంగా కోరారు.

## 11వ వార్డులో సిసి--రోడ్డు ప్రారంభోత్సవం

**సూర్య కామారెడ్డి టౌన్**



ఈరోజు కామారెడ్డి పట్టణంలోని లింగాపూర్ లో 11వ వార్డులో నూతనంగా సీసీ రోడ్లను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ గారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, కాలనీ మహిళలు, ప్రజలు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.